రాజనర్సింహకు సన్మానం



ఉస్మానియా దవాఖానాకు నూతన భవనం నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ వైద్యుల సంఘం ఉస్మానియా విభాగం హర్షం వ్యక్తం చేసింది. గురువారం మెడికల్ జాక్ చైర్మన్ డాక్టర్ రమేశ్ నేతృత్వంలో టీజీజీడీఏ ఉస్మానియా విభాగం వైద్యులు డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ రంగాఅమ్మీరా, డాక్టర్ క్రిష్ణారెడ్డి, డాక్టర్ సిద్దిపేట రమేశ్‌లతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

– సుల్తాన్‌బజార్, జనవరి 30

ప్రమాద రేటును జీరోకి తీసుకురావాలి

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రంగారెడ్డి రీజియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు-2025 కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. గౌలిగూడ లోని హైదరాబాద్ డిపో-1 ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి రీజనల్ మేనేజర్ శ్రీలత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రమాద రేటును జీరోకి తీసుకురావాలని ఆయన డ్రైవర్‌లకు సూచించారు. అనంతరం ప్రమాద రహిత సర్వీస్ కలిగి ఉన్న ఇరవై మంది డ్రైవర్స్‌ను శాలువా, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, రంగారెడ్డి రీజియన్‌లోని అన్ని డిపోల మేనేజర్లు, పర్స నల్ ఆఫీసర్, ఎంజీబీఎస్ సీఆర్ఎం, హైదరాబాద్ డిపో-1 సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్

నింబోలిఅడ్డాలో అక్రమ కట్టడం కూల్చివేత

నింబోలిఅడ్డాలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ కట్టడంపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝులిపించారు. కాచిగూడ డివిజన్‌లోని నింబోలిఅడ్డాలో దశరథయాదవ్ అనే వ్యక్తి 127 గజాలలో అనుమతులు లేకుండా 4 అంతస్తుల నిర్మాణంలో ఉన్న భవనాన్ని కోర్టు ఆదేశాల మేరకు కూల్చివేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డీఎంసీ మారుతీ దివాకర్ మాట్లాడుతూ.. సర్కిల్-6 పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏసీపీ దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు. – కాచిగూడ, జనవరి 30

మహాత్మా.. సీఎం రేవంత్‌రెడ్డికి బుద్ధి ప్రసాదించు

లంగర్‌హౌలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్‌లు ఇంతియాజ్, రాజుసాగర్, దుద్దిళ్ల బాలరాజు, బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ తదితరులు

అబిడ్స్/ మెహిదీపట్నం/ కార్వాన్/ జియాగూడ/ గోల్నాక, జనవరి 30 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనను ఎండగడుతూ నిరంతరం ఉద్యమం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు, మాజీ చైర్మన్లు రాజుసాగర్, ఇంతియాజ్, బాల్‌రాజు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలను అందజేసే వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ చౌరస్తాలో కార్పొరేషన్ల మాజీ చైర్మన్‌లు రాజుసాగర్, బాల్‌రాజు, ఇంతియాజ్‌లు, కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. 420 పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేసేవరకు ఉద్యమిస్తామని ప్రమాణం చేశారు. నాయకులు కోడూరి శ్రీధర్‌సాగర్, చంద్రకాంత్, కృష్ణదాస్, దీపక్, అంబటి శ్రీనివాస్, సత్యనారాయణగౌడ్, ఆర్లెళ్ల జగదీశ్ యా దవ్, గున్నాల రంగారెడ్డి, తిరమలేశ్, సత్యం, పట్లూరి రఘు, శేఖర్, గంగాధర్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఆశిష్‌కుమార్‌యాదవ్ తదితరులు

జియాగూడ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేయనందుకు నిరసనగా లంగర్‌హౌస్‌లో మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందంజేశారు. కుల్సుంపురా పోలీసులు నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, నాయకులు కోడూరి శ్రీధర్‌సాగర్, సి. బాబు, దిలీప్‌కుమార్ తదితరులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో ఉద్రిక్తత..

జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ కార్పొరేటర్లను మేయర్ సస్పెండ్ చేశారు. దీంతో బయటకు వచ్చిన కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు మేయర్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ కార్పొరేటర్లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు.

గోల్నాక : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపిస్తూ అంబర్‌పేటలో అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట డివిజన్ల బీఆర్ఎస్ కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మ గాంధీ విగ్రహానికి గురువారం వినతి పత్రం సమర్పించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా వారు నివాళులర్పించారు.

ఎల్‌బీనీ పార్కు వద్ద గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సి.సంజయ్, చెన్నబత్తి లక్ష్మీనారాయణ తదితరులు

అంబర్‌పేటలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, బి. పద్మ

ఫిబ్రవరి 1న శ్రీభద్రాచల రామదాసు జయంతి

రవీంద్రభారతి, జనవరి 30 : రామదాసు 392వ జయంతిని ఫిబ్రవరి 1వ తేదీన హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై నిర్వహిస్తామని హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మారగాని శ్రీనివాస్‌రావు గురువారం ఒ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేయనున్నట్లు తెలిపారు. అభిమానులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

నోట్‌బుక్స్ పంపిణీ

నింబోలిఅడ్డాలోని సరస్వతి శిశుమందిర్‌లోని విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేసిన డాక్టర్ గౌతంరావు తదితరులు. – కాచిగూడ

ఆకట్టుకున్న భామాకలాపం నృత్యప్రదర్శన

రవీంద్రభారతి, జనవరి 30 : సురస అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో భామాకలాపం నృత్య ప్రదర్శన మధుమతి కులకర్ణి అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, నృత్యగురువు డా.వేదాంతం రామలింగశాస్త్రి, డా. ఆర్. ప్రసన్నరాణి, తెలంగాణ భాషా సాం స్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ విచ్చేసి మధుమతి కులకర్ణి, రాజశ్రీ హోల్ల భామాకలాపం కూచిపూడి నృత్య రూపక ప్రదర్శనను ప్రారంభించారు. సభకు ముందు మధుమతి కులకర్ణి సత్యభామగా, రాజశ్రీహోల్ల శ్రీకృష్ణుడి పాత్రలో అద్భుతంగా నర్తించి అలరించారు. విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రూ.2 లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్‌ను ఏర్పాటు చేయాలి

చలో ఢిల్లీ పోస్టర్‌ను అవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ

కాచిగూడ, జనవరి 30: బీసీలకు రూ.2 లక్షల కోట్ల బడ్జెట్‌తో బీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణవతి ఆధ్వర్యంలో గురువారం కాచిగూడలోని హోటల్‌లో వివిధ రాష్ట్రాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధానకార్యదర్శిగా చెరుకుల సుగుణవతిని నియమిస్తూ నియామక పత్రాన్ని ఆర్.కృష్ణయ్య అందజేశారు. ఓబీసీ జాతీయ సెమినార్లు నిర్వహించాలని కోరుతూ ఫిబ్రవరి 6,7 తేదీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, అస్సాం, పంజాబ్ తదితర రాష్ట్రాల నుంచి వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ అవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 76 యేండ్లు అయినప్పటికీ బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో న్యాయం జరడంలేదని, బీసీలకు రావాల్సిన హక్కులను కల్పించకుండా కేంద్రం అణిచివేస్తుందని అన్నారు. నీలం వెంకటేశ్, వేముల రామకృష్ణ, రాజేందర్, సుధాకర్, రఘుపతి, అనంతయ్య, జయంతిగౌడ్, రాఘవ, ఈశ్వరప్ప, మణికంఠరాజు, రవి పాల్గొన్నారు.

మాతృభూమి వైభవం సాహిత్య రూపకం

కమలాకర మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు, జాతీయ సాహిత్య పరిషత్తు ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవ రాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మాతృభూమి వైభవం సాహిత్య రూపకం ప్రదర్శించారు. అనంతరం హాస్యవ్యాసకర్ డాక్టర్ దానం శంకర్‌నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శేషయనారెడ్డి, పూర్వ డీజీపీ డాక్టర్ సి.ఎన్ గోపీనాథరెడ్డి, సాహితీవేత్తలు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డాక్టర్ కె.వి. కృష్ణకుమారి, డాక్టర్ పి.ఎస్. మూర్తి పాల్గొని విలక్షణమైన కార్యక్రమాలతో ట్రస్టు అధ్యక్షురాలు భారతీ కమలాకర్ చేస్తున్న సాహితీకృషిని ప్రశంసించారు. నటీనటులను, సాహితీవేత్తలను సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ, జనవరి 30

గొల్కొండ టూంబ్స్ రోడ్‌లో గురువారం జరిగిన న్యూ టైమ్స్ న్యూస్ అవార్డుల కార్యక్రమంలో 'బెస్ట్ స్పోర్ట్స్ ఫొటోగ్రాఫర్'గా నిలిచిన వహీదుద్దీన్. న్యూ టైమ్స్ న్యూస్ చైర్మన్ సయ్యద్ అన్వర్, నజీబ్, అమీర్ పాషా పాల్గొన్నారు. – మెహిదీపట్నం

బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి

బీసీ సంఘటన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 30 : బీసీలు ఐకమత్యంతో ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కావాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని వక్తలు అన్నారు. తెలంగాణ బీసీ మహా సభ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభ గురువారం ఆబిడ్స్ తిలక్‌రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అఖిల భారత బీసీ సంఘటన్ సమితి జాతీయ అధ్యక్షులు, బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ క్యాలెండర్‌ను, టీబీసీ లోగోను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అధికంగా సీట్లు కేటాయించేలా రాజకీయ పార్టీలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కులాలుగా విడిపోయి ఉన్న ఫలాలను సమానంగా పంచుకునే సమయం ఆసన్నమైందని బీసీలు అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు గడ్డం రాజ్యలక్ష్మి, కార్మిక విభాగం అధ్యక్షులు కృష్ణాజి, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లా లక్ష్మణరావు, బీసీ మహా సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సుధాకర్‌రావు, స్వకులశాలి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ కాంబ్లే, నీలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అడికి మల్లికార్జున్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏ.ఎస్ రావు తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న రవాణ శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్

సుల్తాన్‌బజార్, జనవరి 30 : రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటిస్తే ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని రవాణ శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్ అన్నారు. గురువారం కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం దర్బార్ హాల్ వద్ద రవాణా శాఖ నాగోల్ ఆర్టీఏ టీం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ ఆర్టీఏ ఇన్‌చార్జి అమర్‌నాథ్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు శీతల్ చౌహాన్, అనిత, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు కార్తీక్, సాయి, వర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ లోక పావని, పీఆర్‌వో డాక్టర్ క్రిష్ణాజీ, వర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని అన్ని బస్తీల్లో సీసీ రోడ్లు

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

రత్నానగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జనవరి 30 : అంబర్‌పేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ పరిధిలోని రత్నానగర్‌లో రూ.44 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో నూతన రోడ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఐదేండ్ల కాలంలో ప్రతి బస్తీ, కాలనీలో ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిధులు విడుదల కావడం లేదని ఆరోపించారు. అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, నిధులు విడుదల చేయమంటే ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. అనంతరం బస్తీలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కొత్త రోడ్డు నిర్మాణంతో బస్తీ ప్రజలకు అబ్బందులు తప్పుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

బస్తీల్లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

డెమో రైల్లో దొంగతనం

కాచిగూడ, జనవరి 30: రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. రాయచూర్‌కు చెందిన చంద్రశేఖర్(45) రాయచూర్-కాచిగూడ డెమో రైల్లో బుధవారం రాత్రి కాచిగూడకు వస్తుండగా అతని జేబులోంచి గుర్తుతెలియని వ్యక్తులు రూ.53 వేలు, ఫోన్‌ను దొంగిలించారు. గురువారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కత్తితో దాడి.. వ్యక్తిపై కేసు

కాచిగూడ, జనవరి 30: టీకొట్టు యాజమానిపై కత్తితో దాడిచేసిన వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. వీరన్నగుట్ట ప్రాంతానికి చెందిన రామ్‌జీకుమార్(25) టీకొట్టు నడిపిస్తున్నాడు. బుధవారం రాత్రి లక్ష్మణ్ అలియాస్ లచ్చి(40) మద్యం సేవించి డబ్బులు ఇవ్వాలని రామ్‌జీకుమార్‌ను బెదిరించాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో కత్తితో దాడిచేశాడు. దీంతో రామ్‌జీకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు గురువారం లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

కాచిగూడ, జనవరి 30: మందుబాబులపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బర్కత్‌పుర తెలంగాణ యువతి మండలి సమీపంలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి నడుపుతున్న ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు.

కాంగ్రెస్ చేపట్టిన నియామకాల్లో అవక తవకలు జరిగాయి : ధర్మేంద్ర

తెలంగాణ స్పోర్ట్ అథారిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న కల్లూరు ధర్మేంద్ర తదితరులు

సుల్తాన్‌బజార్, జనవరి 30 : రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన నియామకాలలో అవకతవకలు జరిగాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. గురువారం ఎల్‌బీ స్టేడియంలోని తెలంగాణ స్పోర్ట్ అథారిటీ కార్యాలయం ముందు డీఎస్సీ 2024 ఎస్‌జీటీ స్పోర్ట్ కోటా అభ్యర్థులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ 2024 ఎస్‌జీటీ స్పోర్ట్ కోటా పోస్టులలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి, స్పోర్ట్ కోటాలో అర్హత పొందిన అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పోర్ట్ కోటా ఎస్టీ పోస్టుల నియామకాలలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన ఫామ్ 2 కండీషన్‌ను అడ్డుపెట్టుకొని కొందరు అక్రమార్కులు పంతుళ్ల పోస్టులను అమ్ముకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన క్రీడా కారులు డీఎస్సీ స్పోర్ట్ కోటా రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగాలు రాక కొందరు అభ్యర్థులు కోర్టులను ఆశ్రయించడంతో న్యాయస్థానాలు డీఎస్సీ బోర్డును ప్రశ్నించడంతో పాటు ప్రభుత్వం వెంటనే వీటిపై నిగ్గు తేల్చాలని ఆదేశాలిచ్చినా కాలయాపన చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. దీంతో స్పోర్ట్ కోటా రిక్రూట్‌మెంట్స్‌పై రీవెరిఫికే షన్ చేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. జీవో 74 ప్రకారం 393 మంది అభ్యర్థుల రీవెరిఫికేషన్ చేపట్టి నెల కావస్తున్నా మెరిట్ లిస్టు బయటికి రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని డబ్బులు దండుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీ కాంత్, హైదరాబా ద్ జిల్లా అధ్యక్షుడు ఆర్ బాలకృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మధు, పి. శివకుమార్, కార్యవర్గ సభ్యులు కల్యాణ్, అనిల్‌కుమార్, హేమంత్ కుమార్, అరుణ్, అభ్యర్థులు పాల్గొన్నారు.

శివ మార్కండేయ కేసరీ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ 2025 ప్రారంభం



రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో కుస్తీ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు దేవర వంశీ, చెన్న నరేందర్, క్రిష్ణ, దయానంద్ తదితరులు

కార్వాన్, జనవరి 30 : తాళ్లగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో 3వ శివ మార్కండేయ కేసరీ కుస్తీ చాంపియన్‌షిప్ 2025 పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. దాదాపు 200 మంది మల్లయోధులు పాల్గొంటున్న ఈ రెజ్లింగ్ చాంపియన్ షిప్‌పోటీలు 3 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ ప్రారంభోత్సవంలో బీజేపీ నాయకుడు దేవర వంశీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు చెన్న నరేందర్‌దేవ్, నర్సింగ్ రావు, ఎస్.ఐ. అమ్జద్ షరీఫ్, కుస్తీ నిర్వాహకులు దయానంద్, క్రిష్ణతో పాటు నర్సింగ్, విశాల్, ఉదయ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండకు వెళ్లే రోడ్డు కంకరతేలి గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారు కోరారు. – మెహిదీపట్నం

ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడిన గోల్కొండ చెరువు ప్రస్తుతం డ్రైనేజీ నీటితో నింటి మురికి కూపంగా మారింది. అధికారులు పట్టించుకొని చెరువును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – మెహిదీపట్నం

అమరవీరుల దినోత్సవం

అమరవీరుల దినోత్సవం సందర్భంగా రెడ్‌హిల్స్‌లో గల సింగరేణిభవన్‌లో గురువారం మహనీయులైన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరక్టర్ జి. వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం ఎస్టీ ఎం. సుభానీ, కనీసన వేతనాల సలహామండలి చైర్మన్ జనక్‌ప్రసాద్, జీఎం లలిత్‌కుమార్ తదితరులు.

– (సుల్తాన్‌బజార్)

గాంధీ చిత్రపటానికి నివాళి

నాంపల్లి గృహకల్ప ఆవరణలోని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో గాంధీ 77వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికిటీ ఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కోశాధికారి బాలరాజ్, ఉపాధ్యక్షుడు కురాడి శ్రీనివాస్, సభ్యులు శ్రీధర్‌నాయుడు, నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, మాజీ కార్యదర్శి ప్రభాకర్, జిల్లా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, జనవరి 30